జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం | 11 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5

## రైతులను ఇబ్బంది పెట్టవద్దు

- ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలి
- రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి
- అధికారుల ప్రముత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



2 లో...



# పేరుకే... పెద్దాసుపత్రి

- వ్యాధి ఏదైనా రిఫర్ టు ప్రైవేట్
- ఉద్యోగం ఇక్కడ... సంపాదన అక్కడ..
- పెద్దాస్పత్రిలో కమిషన్ల దందా
- పేరేమో వైద్యులది... వైద్యం చేసేది కాంపౌండర్లు...
- మితిమీరుతున్న ఆర్ఎంపీ ఆగడాలు

2 లో..

◆ హుజురాబాద్, ప్రజాజ్యోతి

ప్రతి మనిషికి బ్రతుకుపై ఉన్న ఆశే... వారి పెట్టుబడి... ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారు ఎంత ఖర్చు పెట్టైనా బ్రతకాలని ప్రయత్నిస్తూ ఉంటారు... దీన్ని ఆసరా చేసుకున్న కొంతమంది వైద్యులు, సిబ్బంది వసూళ్ల దందాకు తెర లేపారు. నిత్యం పెద్దాసుపత్రికి వచ్చే రోగులను టార్గెట్ చేసి కమిషన్ల దందా కొనసాగిస్తున్నారు... పేరుకే పెద్ద ఆసుపత్రి... కానీ అక్కడ ఏ రోగానికైనా ట్రీట్మెంట్ దొరకడం చాలా కష్టం.




### జమ్మికుంటలో అమలు కానీ

## ఎన్నికల కోడ్

ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ పర్వం

స్పష్టంగా కనిపిస్తున్న అధికారుల నిర్లక్ష్యం



2 లో...

### హామీల అమలులో..

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం



- ఇబ్బందులు పడుతున్న రైతులు మహిళలు
- బీసీ జనాభా లెక్కల తప్పుడు తడకలు
- బీసీ లెక్కల సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న పోవడం ఏమిటి
- పార్టీ మారిన వారికి ప్రజల గుణపాఠం చెపుతారు
- ఎమ్మెల్సీ కవిత

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి:*

ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ బి ఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించింది .సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు మహిళకు అవసరమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి 100శాతం పూర్తి చేశారని పేర్కొన్నారు కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రైతాంగానికి నీరు ఎంతగానో ఉపయోగపడుతుందని నేడు సీఎం రేవంత్ రెడ్డి కాలేశ్వరం నీరు వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించాలని పేర్కొన్నారు. కేసీఆర్ పాలన ఐఫోన్ లా ఉంటే...

మిగతా 2 లో...

# కరీంనగర్ కలెక్టరేట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

**నామినేషన్ వేయడానికి వాహనాలతో వెళ్లిన మంత్రులు**

**తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సర్దార్ రవీందర్ సింగ్**

**రెండు వర్గాల మధ్య బాహాబాహీ**



*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి)*

ఎమ్మెల్సీ ఎన్నికల చివరి రోజు అభ్యర్థులు నామినేషన్లు వేసే క్రమంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. స్వతంత్ర అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ నామినేషన్ దాఖలు చేసి బయటికి వస్తున్న క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ సమర్పించడానికి పీసీసీ ప్రెసిడెంట్,మంత్రులతో కలిసి కలెక్టర్ కార్యాలయం లోపటికి వాహనాలలో వెళ్లారు. దీనిని గమనించిన సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో రెండు వర్గాల కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేస్తూ బాహాబాహీ కి దిగారు.పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. నామినేషన్ల ప్రక్రియ యదావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.సామాన్యులకు ఒక న్యాయం అధికార పార్టీ మంత్రులకు మరో న్యాయం అంటూ సర్దార్ రవీందర్ సింగ్ విమర్శించారు.ఎన్నికల నియమాలని ఉల్లంఘించిన మంత్రులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దీనిపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుపొందాలని అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతులను ఇబ్బంది పెట్టవద్దు




*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి*

రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రోజున కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రాబోయే యాసంగి 2024–25 యొక్క వరిధాన్యం కొనుగోలు సంబంధించిన సన్నద్ధతపై అదనపు కలెక్టర్ బి. ఎస్ లత తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమర్ధవంతమైన ప్రణాళిక రూపొందించి, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ధాన్యం కొనుగోలు పారదర్శకంగా కొనసాగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రతలు తీసుకొనే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, వివిధ జిల్లా స్థాయి శాఖాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పెద్దాసుపత్రి

*హుజురాబాద్, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి :*

ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కోసం కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అప్పటి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ 100 పడకల ఆసుపత్రి నిర్మించి సకల సౌకర్యాలు కల్పించారు. కానీ ఆయన ఆలోచనలకు విరుద్ధంగా ఆస్పత్రి సిబ్బంది వ్యవహరిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్ తో పాటు జమ్మికుంట పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించారు. అలాగే కమలాపూర్ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మించారు. హుజురాబాద్ సివిల్ ఆస్పత్రికి నిత్యం వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. హుజురాబాద్ పట్టణంతోపాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు వస్తుంటారు. అంగట్లో అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని ఉన్న చందంగా మారింది హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి. హుజురాబాద్ ఆస్పత్రిలో ఎన్ని సౌకర్యాలు ఉన్నా వైద్యం అందించే వైద్యులు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలనే లక్ష్యంతో వంద పడకల ఆసుపత్రి సకల సౌకర్యాలతో నిర్మిస్తే వైద్యులు మాత్రం సంపాదినే ధ్యేయంగా పనిచేస్తున్నారు.

**- వ్యాధి ఏదైనా రిఫర్ టు ప్రైవేట్**

వైద్యం కోసం ఆసుపత్రికి వస్తున్న రోగులను పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందంటూ తక్షణమే ఎంజీఎం కు తరలించాలని వైద్యులు చెప్తారు. మళ్లీ వెంటనే అక్కడ వైద్యం సరిగా అందుతుందో లేదో నాకు తెలిసిన ప్రైవేట్ ఆస్పత్రి ఉందంటూ ఆసుపత్రిలో పనిచేస్తున్న మరో వైద్యుని ఆసుపత్రికి తరలించాలని సూచిస్తున్నారని సమాచారం. ఆస్పత్రిలో పని చేసే సిబ్బంది సైతం ఏ ప్రైవేటు ఆసుపత్రి కమిషన్ ఎక్కువ ఇస్తుందో ఆసుపత్రికి రోగులను రిఫర్ చేస్తున్నారంటే వారి దందా ఏ విధంగా కొనసాగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**- రిజిస్టర్ లో ఎంజీఎం... పంపేది ప్రైవేట్ ఆస్పత్రికి...**

క్రిమిసంహారక మందు సేవించి ఎవరైనా ఆత్మహత్యకు పాల్పడి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారంటే వారి జేబు గుల్ల కావాల్సిందే. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం పరిస్థితి విషమంగా ఉందంటూ ఆస్పత్రిలో పనిచేసే ఓ అధికారి తన ఆసుపత్రికి రిఫర్ చేయాలంటూ ఆస్పత్రిలోని వైద్యులకు హుకుం జారీ చేస్తున్నారు. ఆస్పత్రి తన సొంతం అన్న విధంగా ప్రవర్తిస్తూ కింది స్థాయి సిబ్బందికి, వైద్యులపై బెదిరింపులకు పాల్పడుతున్నాడు ఆ అధికారి. అంతేకాకుండా తన ఆసుపత్రి పేరుపై ఎలాంటి రసీదులు లేకుండా ఆస్పత్రిలోని మెడికల్ షాపు రసీదులతోనే ప్రభుత్వ ఆసుపత్రి నుంచి రిఫర్ చేసిన రోగులకు వైద్యం చేస్తున్నారు. ఈ విషయంపై ఎవరైనా అధికారులు దర్యాప్తు చేసిన దొరకకూడదని ఆస్పత్రి నుండి ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదని పలువురు చెప్తున్నారు.

**- సివిల్ ఆస్పత్రిలో కమిషన్ల దందా**

ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే ఎక్స్ రే సిబ్బంది నుండి మొదలుకొని వైద్యుల వరకు కమిషన్ల దందా కొనసాగిస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులను ప్రవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తే సదరు రోగి చెల్లించిన బిల్లు నుండి 10 నుండి 20 శాతం వరకు కమిషన్లు ఇస్తుండడంతో ఆసుపత్రి సిబ్బంది రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తూ సోము చేసుకుంటున్నారు. ఆవు కంచె మేస్తే దూడ గట్టుమేస్తుందా అన్న చందంగా తయారైంది ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది వ్యవహారం. ఆస్పత్రిలో పనిచేసే అధికారితో పాటు వైద్యులు సైతం తమ ప్రైవేట్ ఆస్పత్రులకు ప రిఫర్ చేస్తుంటే సిబ్బంది మాత్రం కమిషన్ ఎవరు ఎక్కువ ఇస్తే వారికి రిఫర్ చేస్తూ జేబులు నింపుకుంటున్నారు.

**- మితిమీరుతున్న ఆర్ఎంవో ఆగడాలు**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను తన ఆసుపత్రికి రిఫర్ చేయమంటూ డ్యూటీలో ఉన్న వైద్యులను బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇటీవల హుజురాబాద్ పట్టణంలో విద్యుత్ సరఫరా సుమారు రెండు గంటలపాటు నిలిపివేశారు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న వైద్యులు రోగుల ఇబ్బందులను గుర్తించి ఆసుపత్రిలో ఉన్న జనరేటర్ ను ఆన్ చేశారు. అదే సమయంలో ఆస్పత్రికి వచ్చిన ఆర్ఎంఓ ఒక్కో గంటకు సుమారు 2000 ఖర్చు అవుతాయి ఎవరు ఇస్తారంటూ సదరు వైద్యునిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. నిత్యం ఆసుపత్రిలో ఉంటూ వైద్యుల, రోగుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన రెసిడెన్షియల్ మెడికల్ అధికారి ఇష్టం వచ్చిన సమయంలో వస్తుంటారు. ఆసుపత్రికి వచ్చే రోగుల ఇబ్బందులు, వైద్యులు ఇచ్చే చికిత్సలను సైతం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నట్లు ఆస్పత్రి సిబ్బంది బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**- పేరు వైద్యులది... వైద్యం చేసేది కాంపొండర్లు**

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ సమయంలో వైద్యులు ఉంటారో... ఏ సమయంలో ఉండరో... అర్థం కాని పరిస్థితి నెలకొని ఉంది. డ్యూటీలో ఉన్న వైద్యులు ఉన్నా లేకున్నా వైద్యం మాత్రం రోగులకు అందుతూనే ఉంటుంది. దానికి కారణం కాంపొండర్లే. తెలిసి తెలియకుండా రోగులకు వైద్యం చేస్తే వైద్యం వికటించిన సందర్భాలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి సదరు ఆసుపత్రి పై, ఆసుపత్రిలో పనిచేస్తున్న అధికారులపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్ లా ఉందనీపేర్కొన్నారు. ఐఫోన్ కు, చైనా ఫోన్ కు ఎంత తేడా ఉంటదో... కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి అంత తేడా ఉందని పేర్కొన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది... కానీ సరిగ్గా పనిచేయదు అని అన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి మమ్మీ పెడుతున్నాను. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదు అని మండిపడ్డారు. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం నిర్వహించారని అందులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనక పోవడం ఏమిటని ప్రశ్నించారు. స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు కారణం ఏమిటి తెలుపాలన్నారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమే మనీ అన్నారు. బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలి, ఎందుకు జరపడం లేదన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదు అన్నారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలి అన్నారు. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోంది ఇది సంబంధించిన కాదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలి అని అన్నారు. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారు అన్నారు. కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోంది ఇది సరికాదు అన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంటును తప్పదోవపట్టించారు పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించింది. ఎండిపోయిన పొలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారు. ఎండిన పంటపొలాలను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కేసీఆర్ పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదు. రైతులను నీళ్లించే తెలివి లేదు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలి. ఆడపిల్లలు స్కూటీలు, మహిళలకు 2500 ఏమయ్యాయి ? మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుంది. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారు.. తగిన సమయంలో బుద్ధిచెబుతారు. అర్హులకు వెంటనే ఇళ్లు ఇవ్వాలి. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ?. రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదు ఎందుకు కాలేదని తెలుపాలని పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరారు తగిన గుణపాఠం ఎదుర్కొంటారని పేర్కొన్నారు. అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదు వారు. ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందనీ ప్రజలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, ప్రజలే సమాధానాలు చెప్తారని పేర్కొన్నారు . ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎల రమణ, బి పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాజీ జెడ్పి చైర్మన్ బావ వసంత సురేష్ బాబు రెడ్డి నాయకులు ఓరుగంటి రమణారావు, గట్టు సతీష్, దయ్యాల మల్లారెడ్డి, రాజన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో అమలు కానీ ఎన్నికల కోడ్

*జమ్మికుంట, ఫిబ్రవరి10, ( ప్రజాజ్యోతి ):*

జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఎన్నికల కోడ్ అమలు కావడం లేదు. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ లలోని అన్ని నియోజకవర్గాల్లో జరుగనున్నాయి.. శాసన మండలి ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యా ప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చే యాలని ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలాసత్పతి తెలిపినప్పటికి అధికారుల నిర్లక్ష్యం ఇట్టే కనిపిస్తుంది.. జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ కి ఉన్న పిల్లర్స్ కి హుజురాబాద్ రోడ్డులో గల ఎస్ బి ఐ బ్యాంక్ వద్ద, హౌసింగ్ బోర్డ్ సాయిబాబా టెంపుల్ కి వెళ్లే క్రాస్ వద్ద జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఫ్లెక్సీ స్టికరింగ్ 6పీట్ల పొడవుతో కలర్ ఫుల్ గా వెలిసినప్పటికీ మండల ఎంపీడీవో కానీ, జమ్మికుంట మున్సిపాలిటీ అధికారులు కానీ ఎవరు కూడా వాటిని తొలగించిన పాపాన పోలేదు.. ఎన్నికల నియమావళి పై అధికారుల బాధ్యత చూస్తేనే వారి పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుందని ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు...తక్షణమే ప్లెక్సీ స్టిక్కర్లను తీసివేసి, పక్కాగా ఎన్నికల నియమావళిని అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు... ఇదే విషయమై ప్రజాజ్యోతి ప్రతినిధి ఫోన్ ద్వారా వివరణ కోరుతూ ఫోన్ చేయగా జమ్మికుంట ఎంపీడీఓ, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు స్పందించక పోవడం గమనార్హం.. సోమవారంతో ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ ముగిసింది.. ఫిబ్రవరి11న పరిశీలన, 13 లోపు ఉపసంహరణ గడువు, ఫిబ్రవరి 27న ఉదయం 8గంటల నుండి 4గంటల వరకు పోలింగ్ ఉండనుంది.... ఇప్పటికే ఎమ్మెల్సీ స్థానాల పరిధిలోని తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను కేంద్రం ఎన్నికల సంఘం ప్రకటించింది.

# ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలి

★ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు

★ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



*చిగురుమామిడి ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి)*

ముదిరాజులు రాజకీయ,ఆర్థిక,సామాజిక సేవా రంగాలతోపాటు విద్య రంగాల్లో రాణించాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ జక్కుల బాబు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం 2025వ నూతన సంవత్సర క్యాలెండర్ ను జక్కుల బాబు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు మాట్లాడుతూ మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ముదిరాజ్ కుల బంధువులు అన్ని రంగాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి గొప్పగా రాణించాలని పేర్కొన్నారు.ముదిరాజులు ఐక్యతగా ఉంటూ హక్కులను సాధించుకోవాలని,ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండి సహకరిద్దామని అన్నారు. అనంతరం డైరెక్టర్ గా ఎన్నికైన జక్కుల బాబును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఉమెన్ ఫిషరీస్ జిల్లా చైర్మన్ ఎన్నికైన పోలు స్వప్న శ్రీనివాస్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పెసరి రాజేశం,మాజీ సర్పంచులు జక్కుల రవీందర్,సన్నిల్ల వెంకటేష్,మాజీ ఎంపీటీసీ కాశబోయిన నరసయ్య,వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షులు జెట్టి తిరుపతి,గందె చిరంజీవి,గందె సంతోష్,గూళ్ళ బాలయ్య,గట్టు శ్రీనివాస్,ఏండ్రా నారాయణ, పొగాకుల రమేష్, బరిగెల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ లక్ష్యంతో పనిచేస్తుంది

**కాంగ్రెస్ బీసీ హిందూ, బీసీ ముస్లింల పేరిట విడగొట్టే మత రాజకీయాలు చేస్తుంది..**

**కాంగ్రెస్ మైనార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం...**

**బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్..**



*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి)*

బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్కా విశ్వాస్ , సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ నినాదం, లక్ష్యంతో పనిచేస్తుందని, కాంగ్రెస్ మాత్రం బీసీ హిందు, బీసీ ముస్లిం ల పేరిట విడగొట్టే మత రాజకీయాలు చేస్తుందని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మండిపడ్డారు. సోమవారం కరీంనగర్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మొదటి నుండి మత రాజకీయాలపై ఆధారపడిందని, అందుకే మైనార్టీలను ఓటు బ్యాంకుగా మలుచుకోవడానికి అనేక రాజకీయాలు చేసిందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు, నేడు కులగనన పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హిందూ బీసీ, ముస్లిం బీసీ లు పనికిమాలిన రాజకీయ అడుగుల్లో భాగమేనన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అనే కొత్త పదాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు తీసుకువచ్చి హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు. బీసీల్లో ఎన్నో ఉపకులాలు ఉన్నాయని , ముస్లింలలో ఎన్నో ఉపకులాలు ఉన్నాయని , ఎవరి అర్హతలను బట్టి వారు బీసీ జాబితాలో ఉంటారన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఈ విషయంలో దురుద్దేశంఉందని ,అందుకేహిందూ బిసి, ముస్లిం బీసీ అని మతాల మధ్య చిచ్చు పెట్టే పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యల ను తప్పు పడుతూ కరీంనగర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులుచేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అంధకారంలో ఉన్నారని , మైనార్టీల కోసం కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని, కనీసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మైనార్టీ లకు ఏ లాంటి ప్రాధాన్యత లేదని కనీసం మైనార్టీ మంత్రి కూడా లేదని విమర్శించారు. మతాలను, కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేసే అలవాటు కాంగ్రెస్కే ఉందని , బిజెపి స్టేట్ ఫార్వర్డ్ గా ఉంటుందని , అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం హిందూ , ముస్లిం లని వేర్వేరు రాజకీయాలు ఏ క్కడ చేయలేదని, కనీసం పథకాలు కూడా పెట్టలేదని , అందర్నీ సమాన దృష్టితో చూస్తూ ప్రభుత్వ పథకాలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, జిల్లా అధ్యక్షుడు సమీపరివేజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ సమ్యుల్లా అహ్మద్, సయ్యద్ షహీదాద్, మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షదాబ్ పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటాలి

**నిరుద్యోగ పట్టభద్రులకు కాంగ్రెస్ సర్కార్ రూ..56 వేల బాకీ**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

*జమ్మికుంట, ఫిబ్రవరి10, ( ప్రజాజ్యోతి ):*

తెలంగాణలో జరగబోయే గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని, బిజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడానికి కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట బిజెపి శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానికంగా ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ ప్రకారం రావాల్సిన నిరుద్యోగ భృతి రూపాయలు 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం 56000 బాకీ పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా,నిరుద్యోగ భృతి ఇవ్వకున్న పట్టభద్రులు ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేస్తే తీవ్రంగా నష్టపోతారని, భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపి యే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, బింగి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బత్తిని నరేష్,బైరెడ్డి రమణారెడ్డి, తూర్పాటి రాజు, ర్యాకం శ్రీనివాస్,జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, మాజీ మండల అధ్యక్షులు జీడి మల్లేష్, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



*సుల్తానాబాద్, ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి):*

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 9వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన 4వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్,జి హర్షవర్ధన్ కట, స్పారీ విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు. ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ర్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్ష ణకు,ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

## ఓడేడు గౌడ సంఘం సొసైటీ అధ్యక్షునిగా దాసరి శ్రీనివాస్



*ముత్తారం ఫిబ్రవరి ,10 (ప్రజా జ్యోతి)*

మండలంలోని ఓడేడు గ్రామ గౌడ సంఘం సొసైటీ అధ్యక్షునిగా దాసరి శ్రీనివాస్ గౌడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షులుగా ఇల్లందుల తిరుపతి గౌడ్, ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. 9 మంది డైరెక్టర్లు, ఓ గులవేన తిరుపతి గౌడ్, దాసరి లాలూ గౌడ్, దాసరి చంద్రయ్య గౌడ్, ఓగుల వేణి మల్లయ్య గౌడ్, మండ ఓదెలు గౌడ్, కుమార్ గౌడ్, దాసరి పురుషోత్తం గౌడ్, పల్లెర్ల రమేష్ గౌడ్, దాసరి రాంబాబు గౌడ్, సంఘం సొసైటీ సభ్యులు గా ఎన్నుకునా ్నరు. వీరు ఈ పదవీలో 5 సంవత్సరాల పాటు కొనసాగనున్నారు ఈ సందర్భంగా ఓడేడు గ్రామ గౌడ సంఘం సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికైన దాసరి శ్రీనివాస్ కు ఉపాధ్యక్షుడు ఇల్లందుల తిరుపతి గౌడ్ ను సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సంగం అధ్యక్షునిగా ఎన్నుకోవడానికి సహకరించిన కుల సంఘానికి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ సమ్మయ్య గౌడ్, ఇల్లందులో శ్రీరాములు గౌడ్, బంధారపు అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, గట్టు స్వామి గౌడ్, గౌడ కుల సంఘ పెద్ద మనుషులు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రముఖ జర్నలిస్ట్ రాధకృష్ణకి మాతృ వియోగం



*జమ్మికుంట, ఫిబ్రవరి10, ( ప్రజాజ్యోతి ):*

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి నినాదం జర్నలిస్టు అయిత రాధకృష్ణ మాతృ మూర్తి అయిత రాజ్యలక్ష్మి సోమవారం ఉదయం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ లో తుది శ్వాస విడిచారు... ఇటీవల ఆమె అనారోగ్యంతో హన్మకొండ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించారు.. ఆరోగ్య పరిస్థితి విషమించి విలాసాగర్ లో మృతిచెందారు.. ఆమె బౌతిక కాయానికి జమ్మికుంట మాజీ జడ్పీటీసీ, బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, పలువురు జర్నలిస్టులు, ప్రముఖ రాజకీయ నాయకులు హాజరై పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు.

# దాతల సాయం కోసం ఎదురుచూపులు

**బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆస్పత్రిలో మహిళకు చికిత్స**

**ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న ఫ్యామిలీ**

**వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కోరిన ఆచార్య రామకృష్ణరావు**



*జమ్మికుంట, ఫిబ్రవరి10, (ప్రజాజ్యోతి ):*

జమ్మికుంట పట్టణంలోని కేశవపూర్ శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం పాఠశాలలో 1999 నుంచి 2012 వరకు తెలుగు ఆచార్యుడిగా పని చేసిన వేదుల రామకృష్ణరావు తన సతీమణికి వైద్యం చేయించడానికి ఆర్థిక స్థోమత లేక దీనావస్థను ఎదుర్కొంటున్నారు. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. రామకృష్ణరావు సతీమణి లక్ష్మికి 2019 లో స్వైన్‌ఫ్లూకు గురయ్యా రు. ఆమె ఊపిరితిత్తులు చాలా వరకు అప్పుడే దెబ్బతిన్నాయి. 20 22లో ఆమెకు బ్రెయిన్ స్ట్రోక్ రావడం వల్ల పెరాలసిస్ వచ్చింది. 2024 జూ లైలో మొదటి వారంలో షుగర్ లెవెల్స్ పడిపోయి స్పృహ కోల్పోయారు. పక్షవాతం వల్ల ఆమె మంచానికే పరిమితమయ్యారు. 2019 నుంచి ఆమె ఆరో గ్యం కోసం కుటుంబ సభ్యులు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. టీచర్‌గా ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు సాయం చేసేందుకు తోచినంతలో దాతలు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు. . బ్రె యిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న తన తల్లి లక్ష్మి ట్రీట్‌మెంట్‌కు సాయం చేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేస్తున్నారు. దాతలు స్పందించి 9848137155 నంబర్‌కు ఫోన్ పే ద్వారా తోచినంతలో సాయం చేయాలని వేడుకున్నారు.

# విజయవంతంగా సాగిన స్వదేశీ మేళా 5 కె రన్

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి)*

కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 11 నుండి 16వ తారీకు వరకు నిర్వహించ తలపెట్టిన స్వదేశీ మేళా ప్రోగ్రాం విజయవంతం చేయాలని, పర్యావరణ పరిరక్షణకై సోమవారం రోజున పట్టణంలో నిర్వహించిన 5 కె రన్ దిగ్విజయంగా కొనసాగింది. ఇట్టి ర్యాలీ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ , కోర్టు సర్కిల్ , ఐబి చౌరస్తా, గీత భవన్ , ప్రతిమ మల్టీప్లెక్స్ , కలెక్టరేట్ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు కొనసాగింది. సుమారుగా 1400 మంది ఇట్టి ర్యాలీలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన పిటిసి ప్రిన్సిపల్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ సుంకరి మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి చేపట్టిన మహత్తర కార్యక్రమం స్వదేశీ మేళాను సక్సెస్ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. స్వదేశీ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి కంపెనీలు కూడా ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసినప్పుడే దేశం మరింత ఆర్థిక అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు , ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. కిషన్ జి, స్వదేశీ మేళా బాధ్యులు చెలిమెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ ముక్క హరీష్ బాబు, మాధవరావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ రైలు పునరుద్ధరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ

**కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికులు**

*జమ్మికుంట, ఫిబ్రవరి10, (ప్రజాజ్యోతి ):*



సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్ నగర్ నడిచే భాగ్యనగర్ రైలు మంగళవారం నుండి యధావిధిగా కొనసాగుతుందని రైల్వే అధికారులు తెలిపా రు..రైల్వే అభివృద్ధి పనులకు ఆటంకం ఉందని రైల్వే అధికారులు నిర్ణయం వలన భాగ్యనగర్ రైలు 11 రోజుల పాటు రద్దు చేయడం జరుగుతుందని ప్రకటన చేయడం తో ప్రయాణికులు ఆందోళన చెందారు..ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి తెలియజేయగా తక్షణమే స్పందించిన భాగ్యనగర్ రైలు పునరుద్ధరణ చేయాలని రైల్వే అధికారులను ఆదేశించడం తో మంగళవారం నుండి యధావిధిగా రాకపోకలు కొనసాగుతాయని తెలిపారు.. ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపితో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం

**ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**పట్టభద్రులకు అండగా కాంగ్రెస్**

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి)*





పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో కేసీఆర్ లోపాయికార ఒప్పందం కుదుర్చుకున్నారని.. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అన్నీ కోణాల్లో నుంచి పరిశీలించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేశామని తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కరీంనగర్ లో నామినేషన్ దాఖలు చేశారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టగా.భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటాలు, డప్పుచప్పుళ్ళు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాల నడుమ ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు అండగా నిలుస్తోందని తెలిపారు..కాంగ్రెస్ అంటే కమిట్మెంట్ పార్టీ అని కొనియాడారు. కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలిస్తే సీఎం రేవంత్ రెడ్డి నెలకు 5 వేల ఉద్యోగాలు ఇస్తున్నారని చెప్పారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ రూపాయి కూడా తీసుకు రాలేదని ఆరోపించారు. బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నలుగురు ఎంపీలు సమాధానం చెప్పాలన్నారు. కరీంనగర్ జిల్లా ఇన్ఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ .గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందని... ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నాలుగు జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి గడగడలాడించారని చెప్పారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూపట్టభద్రుల విద్యావ్యవస్థను మార్పు చేస్తున్నామని... మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ అర్బన్ నక్సలైట్ల ను ప్రోత్సహిస్తుందంటూ బీజేపీ చేసిన ఆరోపణలను తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక పార్టీ అని గుర్తుచేశారు. మతతత్వ బీజేపీని ఓడించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తన విజయాన్ని కాంగ్రెస్ పార్టీకి గిఫ్ట్ గా అందిస్తానని... ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు. జీవన్ రెడ్డి తనకు రోల్ మోడల్ అని... ఆయన స్ఫూర్తితో పని చేస్తానని తెలిపారు. సింగరేణి లో మైనింగ్, ఆదిలాబాద్ లో గిరిజన యూనివర్సిటీ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పిస్తానని చెప్పారు. బీజేపీ మతతత్వ పార్టీ అని... బీజేపీ అభ్యర్థి అజ్ఞాని అని ఆరోపించారు. ఈ ఎన్నికలు జ్ఞానికి అజ్ఞానికి జరుగుతున్న పోటీయేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ లో అవార్డ్ అందుకున్న సత్యరాజ్

*హుజురాబాద్, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :*



గంపా నాగేశ్వర్ రావు స్థాపించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ బంధంరావూరిల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ లో అత్యుత్తమ పెర్ఫార్మర్ అవార్డ్ ని హుజురాబాద్ కి చెందిన జర్నలిస్ట్ చిలుకమారి సత్యరాజ్ అందుకున్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 189వ బ్యాచ్ ట్రైనింగ్ హైదరాబాద్ లోని మినర్వా గ్రాండ్ స్టార్ హోటల్లో రెండు రోజుల పాటు నిర్వహించారు. అందులో పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్కిల్స్ నేర్పించారు. ఈ ట్రైనింగ్ లో సత్యరాజ్ అత్యుత్తమ పెర్ఫార్మర్ గా అవార్డును, అలాగే సర్టిఫికెట్ ను ప్రముఖ మెజీషియన్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డర్ చొక్కాపు వెంకటరమణ ల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు సహకరించిన ఇంచార్జి కే వి సురేష్ కుమార్, త్రినాథ్ దాసరి, మెంటార్ శ్రీనిధి, కోఆర్డినేటర్ మోహన్ పాటిల్ లకు, అలాగేనేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ బంధంరావూరి , గురువు ఇంపాక్ట్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వర్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలకు తెలిపారు.గత 28 సంవత్సరాలుగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఉచితంగా ఎన్నో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఆయన కూడా తన వంతు సహకారంగా ప్రభుత్వ స్కూల్స్ లలో స్టూడెంట్స్ కి ఉచిత సేవలు అందించి సమాజానికి సేవ చేస్తానని తెలియజేశారు.

# మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

*మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి:*



మెట్ పల్లి పట్టణంలోనిన్సిపల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు బేకరీ, స్వీట్ హౌస్ పలు షాపులో , దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారుగా 6000 రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను దుకాణాల వద్దనే తడి, పొడి, హానికారక చెత్తగా వేరు చేసి షాపు వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు స్వయంగా అందించాలని తెలియజేశారు లేనిచో ఎస్. డబ్ల్యు.ఎం -2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, పర్యావరణ ఇంజనీర్ విష్ణు,నిజాం,ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు.

# ముగిసిన జువ్వాడి రత్నాకర స్మారక ప్రైమరీ లీగ్ క్రికెట్ టోర్నీ

**విజేతలకు బహుమతులు అందజేత...**

**కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

*కోరుట్ల ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి ప్రతినిధి*









కోరుట్ల పట్టణ కాలేజీ గ్రౌండ్లో జరుగుతున్న జువ్వాడి రత్నాకర్ రావు స్మారక కోరుట్ల ప్రైమరీ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు ఇట్టి పోటీల్లో అల్ మదిన రాయల్ కింగ్ జట్లు తలపడగా హోరాహోరీగా జరిగిన మ్యాచ్లో అల్ మదీనా జట్టు ప్రథమ స్థానం సాధించగా రాయల్ కింగ్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది మ్యాఆఫ్ ది మ్యాచ్ రవికిరణ్ బెస్ట్ కిపర్ కళ్యాణ్ మోస్ట్ వ్యాలెబుల్ ప్లేయర్ మహేష్,సిరీస్ బెస్ట్ బ్యాటర్ రిజ్వాన్, సిరీస్ బెస్ట్ బాలర్ బాలర్ మహమూద్ లను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు ఓటమిని స్ఫూర్తిగా తీసుకున్నప్పుడే మునుముందు గెలుపు సాధ్యమవుతుందన్నారు క్రీడల వల్ల మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు :30, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.**





*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి. ఎస్. లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 30 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత ఆర్డీఓ లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి ద్వారా 1,50,000 చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



*జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల పట్టణానికి చెందిన బి శృతి అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1 లక్ష 50 వేల రూపాయల విలువగల చెక్కును శృతి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి ప్రవీణ్,తిరుమలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ట గంగాధర్

*కొడిమ్యాల,జనవరి 10,(ప్రజాజ్యోతి):*



టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొడిమ్యా ల మండలానికి చెందిన అడ్లగట్ట గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేర కు రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులు అభినందించారు. గంగాధర్ మాట్లాడుతూ నియామకానికి కృషి చేసిన రా ష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్,జిల్లా అధ్యక్షులు షికారి రామ కృష్ణ, టెంజు అధ్యక్షులు అంజు గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.యూనియన్ బలోపేతానికి,జర్నలిస్టుల హక్కుల సాధనకై ఎల్లవేళలా పోరాడుతానని తెలిపారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**





*జగిత్యాల, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పూరనిపేట లో గల శ్రీ హన్మంత్ సహిత శివ పంచాయత్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సోమవారం రోజున ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో మొదట అంకురార్పణ, కంకణాదారణం, పుణ్యవచనం, హోమం, మస్తం గృహణం,దేవత ఆహ్వానం, భేరితాండవం,అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మి నరసింహ స్వామీ ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలను భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు , భక్తులు, ఉత్సవకమిటి సభ్యులు పాలుగోన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసిన ఎంఐఎం పార్టీ నాయకులు



*జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 10, ( ప్రజా జ్యోతి )*

ఫిబ్రవరి 14వ తేదీన రాత్రి షబ్ భరత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో ఖబరస్తాన్ లలో పారిశుధ్య పనులను చేపట్టాలని ,ఉస్మాన్ పుర ఖబరస్తాన్ వద్ద ఎలక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్ ను వేరే చోటికి మార్చాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల పట్టణ ఎంఐఎం పార్టీ నాయకులు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారుల దృష్టి కి తీసుకెళ్లి అవసరమైన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎంఐఎం అధ్యక్షులు మహమ్మద్ యూనస్ నదీం,పార్టీ నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు 25 వేల రూపాయలు జరిమాన

*జగిత్యాల క్రైమ్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:*

ధర్మారం మండలం పత్తిపాక కు చెందిన కనుక మనవ్వ కు ఇద్దరు కుమార్తెలు చిన్న కుమార్తె అయిన లత ను పాత గూడూరు గ్రామం వెల్గటూర్ మండలము కు చెందిన దేవయ్యకు ఇచ్చి వివాహం చేయడం జరిగింది. లత యొక్క భర్త జీవన ఉపాధి నిమిత్తం బయట దేశానికి వెళ్లేవాడు. పాత గూడూరు గ్రామానికి చెందిన బోయిని రమేష్ అను వ్యక్తి లత యొక్క ఇంటికి అప్పుడప్పుడు వచ్చి వెళ్తుండేవాడు. తేదీ 7-1-2021 రోజున రాత్రి 11 గంటలకు సమయంలో రమేష్ లత యొక్క ఇంటికి వచ్చి, అక్కడ వారిద్దరి మధ్య గొడవ జరుగగా, దానితో రమేష్ ఆమెని చంపాలని ఉద్దేశ్యంతో ఆమెని గట్టిగా గొంతు పిసుకగా ఆమె ముక్కులో నుండి రక్తం వచ్చి చనిపోవడం జరిగింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు అయిన బోయిని రమేష్ ను కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన జిల్లా న్యాయమూర్తి శ్రీమతి నీలిమ గారు నిందితునికి జీవిత ఖైదుతో పాటు 25000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ప్రేమ కుమార్ , కిషోర్ , రామచందర్ రావు ,కోటేశ్వర్ , కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ మరియు సి ఎం ఎస్ ఎస్ ఐ శ్రీకాంత్, సి ఎం ఎస్ పి సీ ఎం కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అభినందించారు.